# బతుకమ్మ

26 నవంబర్ 2023

index

## లోపలి కమ్మల్లో..

### కవర్ స్టోరీ




| | |
|---|---|
| మీ ఓటు ఎవరికి! | 8 |
| మట్టి కథ.. మనందరి కత! | 5 |
| నయా మాల్.. | 7 |
| కథ.. | 16 |
| జాయ సేనాపతి.. | 22 |
| పరమాత్మ @ ఫారిన్ బ్రాండ్ | 13 |




# మన హక్కు.. మన బాధ్యత



సందర్భం

మన దేశంలో ఎన్నికలంటే యజ్ఞం, పండుగ. స్వరాజ్యం సాధించుకున్నాక తొలి సాధారణ ఎన్నికలు... పార్లమెంటుకు, వివిధ రాష్ట్రాల శాసనసభలకు జమిలిగా 1952 ఏప్రిల్‌లో జరిగాయి. అయితే హిమాచల్‌ప్రదేశ్‌లో ఓ ఐదు నెలలు ముందుగానే.. 1951 డిసెంబర్‌లో నిర్వహించారు. అసలే కొండప్రాంతం, అందులోనూ భారీగా మంచు కురుస్తుంది కాబట్టి, ఈ హిమాలయ పర్వత రాష్ట్రంలో ముందుగానే ఎన్నికల ప్రక్రియ చేపట్టారు. ఆ రాష్ట్రంలో ఓటు వేసిన తొలివ్యక్తి పేరు శ్యామ్ శరణ్ నేగి. అతను ఓ ఉపాధ్యాయుడు.

అలా ఆ మాస్టారు స్వతంత్ర భారత దేశంలో తొలి ఓటరుగా చరిత్రకెక్కారు. గత కొన్నేళ్లుగా ఎన్నికల సందర్భంలో రాజకీయ నాయకులతో సమానంగా పత్రికల్లో, ఇతర మాధ్యమాల్లో ప్రముఖంగా కనిపించిన, వినిపించిన పేరు శ్యామ్‌శరణ్ నేగి. ఆయన తన 106 ఏండ్ల పండు వయసులో గత ఏడాది హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో నవంబర్ 2న పోస్టల్ బ్యాలెట్ రూపంలో ఓటు వేశారు. అనారోగ్యం కారణంగా పోలింగ్ బూత్‌కు వచ్చే పరిస్థితి లేకపోవడంతో నేగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు ఎన్నికల కమిషన్ అంగీకరించింది. ఇలాంటి వెసులుబాటు పొందిన తొలివ్యక్తి కూడా నేగి కావడం గమనార్హం. ఆ తర్వాత మరో మూడు రోజులకు.. నవంబర్ 5న ఆయన మరణించారు. 1952 మొదలు 2022 హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వరకు అన్ని సందర్భాల్లో నేగి తన ఓటుహక్కును బాధ్యతగా వినియోగించుకున్నారు. స్వతంత్ర భారతదేశ 70 ఏండ్ల ఎన్నికల క్రతువులో నేగి మొత్తం 34 సార్లు ఓటు వేశారు. దేశంలో ఎన్నికల్లో ఓటింగ్ పెంచే దిశగా ఎన్నికల సంఘం 2014లో నేగిని బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంచుకుంది. ఈ సందర్భంగా ఆయన గూగుల్ వీడియోలో కనిపించారు కూడా. ''ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు కీలకం. అది మీ హక్కు. బాధ్యత కూడా'' అని శ్యాంశరణ్ నేగి దేశ యువతకు కర్తవ్యం బోధించారు. పౌరుడిగా ఓటుహక్కును బాధ్యతగా వినియోగించుకున్న ఆ తొలి ఓటరన్నకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. ఇది ఓ సామాన్యుడి నిబద్ధతకు తిరుగులేని గుర్తింపు. అన్ని పార్టీల నాయకులూ ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ స్వయంగా నేగి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించారు. శ్యాంశరణ్ నేగి జీవితం దేశ పౌరులు ఓటు విషయంలో ఎంత బాధ్యతగా ఉండాలో గుర్తుచేస్తుంది. మీరుకూడా రానున్న ఎన్నికల్లో ఓటు వేయడం మర్చిపోకండి.

**1952 మొదలు 2022 హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వరకు అన్ని సందర్భాల్లో నేగి తన ఓటుహక్కును బాధ్యతగా వినియోగించుకున్నారు. స్వతంత్ర భారత 70 ఏండ్ల ఎన్నికల క్రతువులో నేగి మొత్తం 34 సార్లు ఓటును సద్వినియోగం చేసుకున్నారు.**

ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.


పోస్టు ద్వారా

బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

ఈ-మెయిల్ : sunmag@ntnews.com